# FREE SUMMER COACHING CAMP – 2018-19

## VALEDICTORY SESSION

## 31ST MAY, 2019

**Organized by: NSS Units & Department of Physical Education**




Dr. V. Narayana Rao, Principal addressing the students







Certificate distribution to the students by the Principal







2019.05.31


2019.05.31


2019.05.31


2019.05.31


2019.05.31
















Media Report

# NEWSPAPER CLIPPINGS

## క్రీడలతో మానసిక వికాసం




సభలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు

విజయవాడ పశ్చిమ, జూన్ 1: క్రీడలతో మానసిక వికాసం సాధ్యమవుతుందని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు అన్నారు. కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈసందర్భంగా జరిగిన ముగింపు సభకు డాక్టర్ నారాయణరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో క్రీడలపై విద్యార్థులకు మక్కువ తగ్గుతోందన్నారు. క్రీడా ప్రాంగణానికి విద్యార్థులు రాకపోవటంతో అనేక ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని చెప్పారు. యువత నిత్యం ఎంతోకొంత సమయం క్రీడలతో క్రీడా ప్రాంగణంలో గడిపినప్పుడే మానసిక, శారీరక ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. తమ కళాశాల మొదటి నుంచీ క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి చక్కని ప్రోత్సాహకాలను కూడా అందిస్తోందన్నారు. ప్రధానంగా తమ కళాశాల వేసవి సమయంలో వివిధ వర్గాలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తూ ఆయా రంగాల్లో చిన్నారులను ప్రోత్సాహిస్తోందన్నారు. అంతేకాకుండా స్కేటింగ్ వంటి కొద్ది అంశాల్లో ఏడాది పొడువునా తమ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫైన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఫిజికల్ డైరెక్టర్లు డి హేమ చంద్రరావు, ఎం సాంబశివరావు, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, ప్రకాష్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక వికాసం




మాట్లాడుతున్న నారాయణరావు

వన్‌టౌన్, జూన్ 1 (ప్రభన్యూస్): క్రీడలతో మానసిక వికాసం సాధ్యపడుతుందని కేబియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ రావు విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రీడలపై విద్యార్థులకు మక్కువ తగ్గుతుందన్నారు. క్రీడా ప్రాంగణానికి విద్యార్థులు రాక పోవటంతో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. యువత నిత్యం ఎంతో కొంత సమయం క్రీడలతో క్రీడా ప్రాంగణాల్లో గడపాల్సిన అవసరం ఉందన్నారు. తమ కళాశాల క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. వివిధ రకాల ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, అక డమిక్ డైరక్టర్ పి.ఎల్. రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు డీ. హేమ చంద్రరావు, ఎం. సాంబశివరావు కార్య క్రమాలను నిర్వహించారు. అధ్యాపకులు ఎం. వేంకటేశ్వరరావు, కే. ప్రకాష్, రవీంద్ర పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 02 June 2019
https://epaper.prabhanews.com/c/40000036

## క్రీడలతో మానసిక వికాసం




మాట్లాడుతున్న వి.నారాయణరావు

వన్‌టౌన్, జూన్ 1 : క్రీడలతో మానసిక వికాసం సాధ్యమవుతుందని కాకరపర్తి భావనారాయణ (కేబీఎన్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు వి.నారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రీడలపై విద్యార్థులకు మక్కువ తగ్గుతోందన్నారు. యువత నిత్యం ఎంతో కొంత సమయం ఆటలు ఆడినపుడే మానసిక, శారీరక ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. తమ కళాశాల మొదటి నుంచి క్రీడలకు సముచితమైన స్థానం కల్పిస్తోందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి చక్కని ప్రోత్సాహకాలను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాల వేసవి సమయంలో వివిధ వర్గాలకు

» కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు

ప్రత్యేకమైన శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తూ ఆయా రంగాల్లో చిన్నారులను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్.రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫైన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు డి.హేమచంద్రరావు, ఎం.సాంబశివరావు, అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, కె.ప్రకాష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 02 June 2019
https://epaper.andhrajyothy.com/c/39958495

# క్రీడలతో మానసిక వికాసం

**కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు**



క్రీడల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు

**ప్రజాశక్తి - భవానీపురం**

క్రీడలతో మానసిక వికాసం సాధ్యమవుతుందని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు డాక్టర్ నారాయణరావు ముఖ్య అతిధిగా హాజరై, మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి తగ్గుతోందన్నారు. క్రీడా ప్రాంగణానికి విద్యార్థులు రాకపోవటంతో అనేక ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని చెప్పారు. యువత నిత్యం ఎంతో కొంత సమయం క్రీడలతో క్రీడా ప్రాంగణంలో గడిపినప్పుడే మానసిక, శారీరక ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. తమ కళాశాల మొదటి నుంచి క్రీడలకు సముచితమైన స్థానం కల్పిస్తుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి చక్కని ప్రోత్సాహకాలను కూడా అందించటం జరుగుతుందన్నారు. ప్రధానంగా తమ కళాశాల వేసవి సమయంలో వివిధ వర్గాలకు ప్రత్యేకమైన శిక్షణా శిబిరాలను ఉచితంగా నిర్వహిసస్తా ఆయా రంగాల్లో చిన్నారులను ప్రోత్సహిస్తుందన్నారు. అంతేగాకుండా స్కేటింగ్ వంటి కొద్ది అంశాల్లో ఏడాది పొడవునా తమ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు సర్టిపికెట్లను పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్. రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, షైన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఫిజికల్ డైరెక్టర్లు డి. హేమచంద్రరావు, ఎం. సాంబశివరావు నిర్వహించారు. అధ్యాపకులు ఎం. వెంకటేశ్వరరావు, కె. ప్రకాస్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

Sun, 02 June 2019
epaper.prajasakti.com/c/40000108

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

**వన్‌టౌన్:** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ముగింపు సభకు డాక్టర్ నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడా ప్రాంగణానికి రాకపోవటంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. యువత నిత్యం ఎంతో కొంత సమయం క్రీడలతో క్రీడా ప్రాంగణంలో గడిపినప్పుడే మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉంటారన్నారు. తమ కళాశాల మొదటి నుంచి క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి చక్కని ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నామన్నారు. తమ కళాశాల వేసవి సమయంలో వివిధ వర్గాలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తూ ఆయా రంగాల్లో చిన్నారులను ప్రోత్సాహిస్తోందన్నారు. స్కేటింగ్ వంటి కొద్ది అంశాల్లో ఏడాదంతా ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఇ.వరప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, షైన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఫిజికల్ డైరెక్టర్లు డి.హేమచంద్రరావు, ఎం.సాంబశివరావు నిర్వహించారు. అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, కె.ప్రకాష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నారాయణరావు

సాక్షి
Sun, 02 June 2019
https://epaper.sakshi.com/c/39999495

## ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 30: కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో చిన్నారులకు బుధవారం నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో పలు క్రీడాంశాల్లో శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన చిన్నారులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తును తీసుకోవాలని కోరారు.

**Andhra Bhoomi**

## చిన్నారులకు క్రీడల్లో ఉచిత శిక్షణ

విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 25: కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో మే మొదటి తేదీ నుంచి చిన్నారులకు వివిధ క్రీడాంశాల్లో ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందగోరు చిన్నారులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు తీసుకోవాలని కోరారు.

## నేటి నుంచి కేబీఎన్‌లో ఉచిత క్రికెట్ శిక్షణ

వన్‌టౌన్, ఏప్రిల్ 30 : కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో చిన్నారులకు బుధవారం నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో పలు క్రీడాంశాల్లో శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా క్రికెట్‌లో కూడా శిబిరాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నెల రోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన చిన్నారులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తును తీసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెంబరు 9395395988కు సంప్రదించాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి Wed, 01 May 2019
https://epaper.andhrajyothy.com/c/39

# 1 నుంచి కేబీఎన్‌లో క్రీడాంశాల్లో ఉచిత శిక్షణ

**వన్‌టౌన్, ఏప్రిల్ 25 :** కొత్తపేట కేబీఎన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి చిన్నారులకు వివిధ క్రీడాంశాల్లో ఉచితంగా శిక్షణ నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోలర్ స్కేటింగ్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే చిన్నారులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం విభాగాధిపతి డి.హేమచంద్రరావు ఫోన్ నెంబరు 9395395988ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి Fri, 26 April 2019
https://epaper.andhrajyothy.com/c/38860430

# 1 నుంచి కేబిఎన్‌లో క్రీడల్లో శిక్షణ

**వన్‌టౌన్, ఏప్రిల్ 25 (ప్రభన్యూస్):** నగర పశ్చిమ నియోజకవర్గంలోని కేబియన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో మే మొదటి తేదీ నుంచి చిన్నారులకు వివిధ క్రీడాంశాల్లో ఉచితంగా శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు తెలిపారు. ఇందులో భాగంగా చిన్నారులకోసం రోలర్‌స్కేటింగ్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, టేబుల్ టెన్నీస్, చెస్ తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ తరగతులు ఉంటాయని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో శిక్షణ పొందగోరు చిన్నారులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం క్రీడాంశాల విభాగాధిపతి డి. హేమచంద్రరావును 9395395988 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 26 April 2019
https://epaper.prabhanews.com/c/38851413

ఈనాడు
epaper.eenadu.net

# నేటి నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** కొత్తపేట కేబీఎన్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా క్రికెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు తెలిపారు. మే 1వ తేదీ నుంచి శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

Date : 01/05/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 02